తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
1 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :



## మొక్కలు నాటిన కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూర్, జులై 31 (జనంసాక్షి) :** మండలంలోని కిష్టంపేట గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లా పాలన అధికారి కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రాణికోటికి జీవ వాయువును అందించేవి మొక్కలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని లక్ష్యాలను అధిగమించాలని కోరారు. గీత కార్మికుల కోసం 400 తాటి మొక్కలు నాటడంతోపాటు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం పొక్కూరు గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో 200 మొక్కలు నాటి పాఠశాల ఆవరణంలోకూరగాయల మొక్కల గార్డెను ప్రారంభించారు. దీని ద్వారా తాజా కూరగాయలను పొందవచ్చని పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి విద్యార్థులకు పోషక విలువలను ఆహారాన్ని మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులను ఆయా సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి బోధనా విధానాన్ని పరిశీలించారు. పల్లె దవాఖాన, ఆయుష్మాన్ భారత్ కేంద్రాన్ని సందర్శించి మందుల నిలువలు, రిజిస్టర్ను పరిసరాలను పరిశీలించారు. అంగ్రాజు పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణీ స్త్రీల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొందుపరుస్తూ మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు సేవలు మిగతా 10లో..

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే..
- మానవతా దృక్పథంతో పనిచేయాలి
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, జులై 31(జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి సీజనల్ వ్యాధుల పై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్య శాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ అతి సార టైఫాడ్లపై చికిత్స తో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్యవంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని, రోగుల పట్ల ప్రేమ వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని, వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ ములుగు అధికారులను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారుచేసుకొని చివరి సర్వే, ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తుగానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల మిగతా 10లో..

## అర్హులకు పథకాలు అందేందుకు అధికారులు
# సమన్వయంతో పని చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**



**వరంగల్ ప్రతినిధి, జులై 30 (జనంసాక్షి):** ప్రభుత్వ పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో సంభందిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ, విద్యా, డిఆర్డీఏ, క్రీడల శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. మహిళలు, పిల్లల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యా, గర్భిణీలకు, బాలింతలకు,మిషన్ వాత్సల్య, శిశు సంరక్షనా కేంద్రాల నుండి అందుతున్న సేవలు, బాల్య వివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బాచావో బేటీ పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసావాలు, తదితర కార్యక్రమాల అమలు తీరును ప్రాజెక్టు ల వారిగా కలెక్టర్ కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసు కోవాలన్నారు. పిల్లల సంరక్షణ, బాల్య వివాహాల నివారణపై సమీక్షించి ప్రణాళిక ప్రకారం స్నేహ క్లబ్ లు, విద్యాశాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయంతో అవగాహన కల్పించాలని జరగాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో వంద శాతం ముఖ గుర్తింపు విధానం ద్వారా హాజరు జరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల పర్యవేక్షణపై ఆయా ప్రాజెక్టుల అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లల బరువు తీయటంలో నిర్లక్ష్యం వహించకూడదని ఏలాంటి లోపాలు ఉంటే చర్యలు తప్పవన్నారు. అంగన్వాడీల ద్వారా నమోదైన గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా చూడాలని, తద్వారా బాలింతలు, అంగన్వాడీల్లో వందశాతం పిల్లలు నమోదైయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మహిళలు, పిల్లల సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ సమీక్షిస్తూ సఖి కేంద్రాలు మహిళల హక్కులను రక్షించే, వారి భద్రతను, మిగతా 10లో..



# పస్రా పీహెచ్‌సీ తనిఖీ

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**

**ములుగు ప్రతినిధి, జులై 31(జనంసాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ రక్తపరీక్షలను నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పస్రా వైద్యాధికారిణి డాక్టర్ సుహానాను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాబ్ టెక్నీషియన్ తో రూమును మలేరియా, డెంగ్యూ ఆర్డిటి పరీక్షలకు సరిపడా టెస్టు పరికరాలు, ల్యాబ్ రియేజెంట్ ఉన్నాయా అడిగి తెలుసుకుని లేనియెడల సమకూర్చుకోవాలని లాబ్ టెక్నీషియన్కు తెలిపారు. అనంతరం మందుల నిల్వల గదిని చూసి వర్షాకాలానికి సరిపడే మందులు అందుబాటులో ఉంచుకోవాలని వాటితో పాటు అత్యవసర మందులైన, పాముకాటు కుక్క కాటు వ్యాక్సిన్ లను నిల్వ ఉంచుకోవాలని ఫార్మసిస్టుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పస్రా వైద్యాధికారిణి డాక్టర్ సుహానా, ఫార్మసిస్ట్ శారద, స్టాఫ్ నర్సులు సంధ్య, రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



భూపాలపల్లి, జూలై 31 (జనంసాక్షి): భూపాలపల్లి ఏరియా కేటీకే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో పదవి విరమణ పొందిన సింగరేణి ఉద్యోగులకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, అధ్యక్షతన ఏరియా సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా , పదవి విరమణ పొందుతున్న వెలగందుల శంకర్ వారి సతీమణి, ఆకుల కొమురయ్య వారి సతీమణికి శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల తిరుపతి మాట్లాడుతూ . సింగరేణి అభివృద్ధి ఉత్పత్తి కోసం ఇన్ని సంవత్సరాలు కష్టపడి పనిచేసిన వీరు కుటుంబాలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వాళ్ల శేష జీవితం గడపాలని భగవంతుడు వీరికి తోడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం వెలగందుల మల్లికార్జున్, పి నారాయణమూర్తి, ఈ కుమారస్వామి, నాగేంద్రబాబు, వి రాజేందర్, కే తిరుపతిరెడ్డి, బుద్ధరపు రాయమల్లు, కొండపల్లి శ్రీనివాసరావు, ఎస్ తిరుపతి, తుమ్మలపల్లి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, దామోదర చారి, జన్నరాజు, టి రమేష్, బి శ్రీనివాస్, ఎం రాజేందర్, పి సమ్మిరెడ్డి, సిహెచ్ తిరుపతిరెడ్డి, భీమ చక్కన్న, ఎండి సర్వర్ మియా, బి వీరన్న,జి భీమేష్, సిహెచ్ రామచందర్, చందు, ప్రవీణ్ ,శ్రీధర్, వి రాజు, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న ఉద్యోగికి సన్మానం




శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఏరియా ఆర్కే7 గని పై గురువారం రోజున సింగరేణి సంస్థలో 61 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందుతున్న మున్ని కనుకుంట్ల లక్ష్మణ్ ని ఆర్కే-7గని మేనేజర్ జె.తిరుపతి ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం గని మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 30 నుండి 40 సంవత్సరాల సర్వీసులో విధులు నిర్వహించి సింగరేణి సంస్థకు వారు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు.వారి అనుభవాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువ ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదికత తోడ్పాడాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కందికట్ల వీరభద్రయ్య,అండర్ మేనేజర్లు రవీందర్,రాము, రవితేజ,ఇంజనీర్లు ప్రవీణ్,సుధీర్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్,సంక్షేమ అధికారి సంతన్ ఫిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందుకున్న దండు రమేష్



మల్హర్, జూలై 31(జనంసాక్షి): మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా దండు రమేష్ ను నియమిస్తూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ లోని తన ఛాంబర్లో దండు రమేష్ కు నియామక పత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకం గ్రామాల్లో సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ కుంభం స్వప్న రెడ్డి, తాడిచర్ల పిఏసిఎస్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కాటారం మాజీ ఎంపిపి పథకాని సమ్మయ్య, ప్రచార కమిటీ ఛైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ఆకుల శ్రీనివాస్,కుంట సదానందం ముదిరాజ్, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, త్రిపైరనేని వంశీ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, జూలై 31 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యతనచ్చి దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం ఊరుగొండ గ్రామంలో 20 లక్షల ఎన్‌హెచ్ఎం నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉప కేంద్రం ను గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి విద్యా వైద్యానికి ప్రాధాన్యతనిచ్చి ప్రజలందరికీ నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నదని అన్నారు.పల్లె దవాఖానలో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని ప్రభుత్వ దావకానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత పాలకుల దోపిడితో అధిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్దుబాటు చేసుకుంటూ అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాల లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని వసతులను కల్పించడం జరుగుతుందని,కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యాన్ని అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందించడంతోపాటు ముఖ్యమంత్రి జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న ఆలోచన తొలగిపోయేలా ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అభివృద్ధి చేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాల్సని ప్రజలను కోరారు.గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు విద్యార్థుల సంక్షేమం, పేద బడుగు పట్టించు కోలేదని,ప్రభుత్వం ఏం చేసింది ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది అనేది ప్రజలే ఆలోచించాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

- డివైసీఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్



రామకృష్ణాపూర్, జులై 31 (జనంసాక్షి): ప్రతి ఉద్యోగికి తన జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డివైసిఎంఓ గా విధులు నిర్వహించే డాక్టర్ జక్కుల ప్రభాకర్, స్వీపర్ గా విధులు నిర్వహించే గూడెపు పూలమ్మ లు ఉద్యోగ విరమణ పొందారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడారు. డాక్టర్ ప్రభాకర్ ఉద్యోగరీత్యా 30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్నారని, వారు వారి కుటుంబంతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. స్వీపర్గా విధులు నిర్వహించే గూడెం పూలమ్మ 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నారని ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, సంక్షేమ అధికారి ఎండి మాధార్ సాహెబ్, సూపరిండెంట్ కృష్ణమూర్తి , మ్యాట్రిన్ విజయలక్ష్మి, ఏఐటియుసి ఫిక్స్ సెక్రటరీ నాగేంద్ర భట్టు, వార్డ్ బాయ్స్, నర్సులు, ఉద్యోగులు, డాక్టర్లు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధిపై ఎమ్మెల్యే రేవూరి సమీక్ష



పరకాల, జులై 31 (జనంసాక్షి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం నందు గురువారం రోజున పరకాల మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు.పలు అభివృద్ధి పనుల అంశాలపై అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, సకాలంలో వాణిజ్య పన్నుల వసూలు చేయాలని అన్నారు. భారీగా ఇంటి పన్ను, నల్ల బిల్లులు బకా యి ఉన్న వాటిని తప్పనిసరిగా వసూలు చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్సులు నిబంధనల మేరకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.పారిశుధ్యం, పట్టణ ప్రగతి పనులపై, వాటర్ సప్లై, పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాలు, టాక్స్ కలెక్షన్, తదితర అంశాలపై చర్చి ంచారు. అభివృద్ధి కార్యక్రమాలను పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా, పారద ర్శకంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ , పబ్లిక్ హెల్త్ ఈ ఈ సుచరణ్ ,ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల పాఠశాలలో మొక్కలు నాటిన ఏఎమ్మార్ అధికారులు



మల్హర్, జులై 31(జనంసాక్షి): మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తాడిచర్ల ఓసిపి పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ భూసేకరణ అధికారి మూర్తి, పర్యావరణ అధికారి రామ్ కుమార్ అన్నారు. గురువారం వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్ల లోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎమ్మార్ కంపెనీ సూపర్వైజర్లు నారమల్ల నవీన్, నరేష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- **యూ ఎస్‌పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు నన్నెబోయిన తిరుపతి**



**శాయంపేట, జూలై 31 (జనంసాక్షి):** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే పోరాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని యూ ఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు నన్నెబోయిన తిరుపతి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శాయంపేట మండలంలోని పెద్దకోడెపాక ఉన్నత పాఠశాల ఆవరణలో యూ ఎస్ పి సి కార్యక్రమాల కరపత్రాన్ని ఉపాధ్యాయులతో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు అర్హత లేని డిఈఓలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారం గంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధానో పాధ్యాయులు సారయ్య, యుఎస్‌పిసి నాయకులు చంద్రయ్య,శ్రీరామ్, రాజారాం, రజనీకాంత్ ,విద్యాసాగర్ ఉపాధ్యాయులు రఘు, బాలాజి, జ్యోత్స్న, కవిత, రేణుక, మొదలగువారు పాల్గొన్నారు.

# బనకచర్లపై కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు కావాలనే దుష్ప్రచారం

- **ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి అల్లూరి రాజారెడ్డి**




**ఆదిలాబాద్ ప్రతినిది(జనంసాక్షి):** బనకచర్లపై కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆదిలాబాద్‌నియోజకవర్గం ఇన్చార్జి అల్లూరి రాజారెడ్డి అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోనిటీడీపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులు పని కట్టుకుని బనకచర్ల ముందు ఉంచి ప్రాంతీయ విభేదాలు సృష్టించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఎదగకుండా ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ ఎస్ నాయకులు చేసే ప్రచారాలు స్వార్థంతో, మోసపూరిత ప్రసంగాలు ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. బనకచర్లపై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి నిర్ణయం వెలువరించిన తరువాత ఎవరికి అందవలసిన వాటావారికి రాని రోజు మాట్లాడాల తప్ప ఇలా ప్రతిరోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్ధాలు ఆడడం బిఆర్ఎస్ కేసిఆర్ కుటుంబానికి అలవాటుగా మారిందన్నారు. తెలంగాణలో టిడిపి బలపడటం తో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని బయపడి ఇలా ప్రతి రోజు మా నాయకుడు చంద్రబాబు నాయుడుపై అక్కడి ప్రాజెక్టులపైన బిఆర్ఎస్ నాయకులు అవాకులు, చెవా కులు మాట్లాడుతున్నారు. దీనిని టీడీపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు మీకు బుద్ధిచెప్తారన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్య క్షులు నూనె సతీష్, ఎన్. పెంటన్న, మహిళా నాయకురాలు అంబుబాయి, సరస్వతి, మండల నాయకులు ఆరె రాజన్న,అనిత, రాధా, మైనార్టీ పట్టణ నాయకులు ఖలీల్ ఖాన్, ముజేహిద్ పాల్గొన్నారు.

# షెడ్యూలు ప్రకారం క్షేత్రస్థాయిలో వైద్య కార్యక్రమాలు కొనసాగించాలి

- **విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఏఐ, డిజిటల్ తరగతులు నిర్వహించాలి**
- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 31(జనంసాక్షి):** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్‌ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు, ప్రభుత్వం పేదలకు, ప్రతి ఒక్కరికి వైద్యం అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధిం చిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్‌లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం ఎఐ, డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక వైద్య అధికారి డాక్టర్ సాగర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసీలు ఏకం కావాలి



**పరకాల, జులై 31 (జనంసాక్షి):** రాజ్యాధికారం కోసం బీసీలంతా ఏకం కావాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం రోజున పరకాల మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో రాజ్యాధికారం రావాలంటే బీసీలు ఏకం కావలసిన అవసరం ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలని అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడీ గా కోడెల సతీష్,ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీధర్, కాసగాని సాయికుమార్ ,ప్రధాన కార్యదర్శి చిర్ర హరీష్,కార్యదర్శులు రాస రాజేష్, ఎండి.హుస్సేన్,కోశాధికారి గోపరాజులింగస్వామి ,కార్యవర్గ సభ్యులుగా దొమ్మటి భద్రయ్య, చిర్ర భద్రయ్య, ఏదునూరి లింగయ్య, దానం ఓదెలు, కొయ్యల అనిల్ కుమార్, రమేష్, తడక పూర్ణచందర్, కొక్కుల శ్రీనివాస్, దొమ్మటి రమేష్, చిర్ర రాజయ్య, సాంబయ్య, కోడల భాస్కర్, రాజేందర్, ఎలగందుల విష్ణు, వివేక్ వర్ధన్, తడక శ్రీనివాస్, చిర్ర ప్రశాంత్, గాజర్ల యల్లేశ్వర్ లను నియమించారు.

# మిగతా జీవితం సుఖసంతోషాలతో గడపాలి



**భూపాలపల్లి, జూలై 31 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే -5 ఇంక్లైన్ గని నందు ఆకుల కొమరయ్య 33 సంవత్సరాలు గా సింగరేణి లో ఉద్యోగం చేసి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఐఎన్‌టియుసి పిట్ సెక్రటరీ గట్టు రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రాంచ్ నాయకులు రవికిరణ్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిగతా జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు రాజేష్ టాకూర్ , మేదరబోయిన శ్రీనివాస్ , సజ్జనపు అశోక్ ,గంధం సంతోష్ ,బండి వెంకటేష్ , సింగరేణి బీసీ ఓబీసీ భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి నవీన్ రాంకుమార్ , చంద్రశేఖర్ ,అజీమ్ కేటీకే-5 ఇంక్లైన్ సేఫ్టీ కమిటీ నాయకులు ,మైన్స్ కమిటీ ,టెంపుల్ కమిటీ నాయకులు, నాయకులు, షిఫ్ట్ ఇంచార్జ్ లు , యువ నాయకులు,పాల్గొన్నారు.

# సహాయం చేసి ఆదుకోవడంలో ముందుంట

- **రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజిత శ్రీనివాస్**



**బచ్చన్నపేట జులై 31 (జనంసాక్షి):** పేదవారికి ఎవరికైనా ఆపద వస్తే సహాయం చేసి ఆదుకుంటానని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహిళ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజిత శ్రీనివాస్ అన్నారు. పుట్టినరోజు సందర్భంగా జనగామ లోని చంపక్ హిల్స్ కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమం తో పాటు అతిథి వసతి గృహంలో అనాథ పిల్లలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వృద్ధులు అనాథ పిల్లల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషమని ఈ సహాయాన్ని అనాథ పిల్లలకు మరియు వృద్ధులకు అందించడంతో సంతృ ఉంటుందని వారికి ఏ అవసరమైన మా దృష్టికి తీసుకొస్తే తోచిన సహాయాన్ని అందించి సహాయాన్ని అందించి ఆదుకుంటామని అన్నారు. పిల్లలు ఆమెకు అభినందనలు తెలుపుతూ వృద్ధులు ఆశీర్వదించారు.

## జ్యూట్ తయారీ బ్యాగులకు విశేష ఆదరణ




**ఆదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి):** ఆకాంక్ష హాట్ వోకల్ ఫర్ లోకల్ ఉత్పత్తుల ప్రదర్శనలో భాగంగా జిల్లా కేంద్రంలో TTDలో ఏర్పాటు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనకు విశేష ఆదరణ లభిస్తుంది. ప్రదర్శనలో ఉంచిన వాటిని చూసేందుకు పట్టణ ప్రజలు తరలి వచ్చి వారికి కావాల్సిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రదర్శనలో ఉంచిన జ్యూట్ తయారీ బ్యాగులు కొనుగోలు దారులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వీటిని కొనేందుకు మహిళలు ఆసక్తి చూపుతున్నారు. రంగు రంగుల్లో బ్యాగులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా మెప్మా పట్టణ మిషన్ కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లను రూపు మాపడం కోసం ఈ జ్యూట్ తయారీ బ్యాగులను ప్రత్యేకంగా తయారు చేయించడం జరుగుతుందన్నారు. ప్రదర్శనలో ఉంచిన ఈ బ్యాగుల పట్ల ముఖ్యంగా మహిళలు ఆకర్షితులై కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ జ్యూట్ బ్యాగులు అందుబాటులో రావడం కారణంగా ప్లాస్టిక్ బ్యాగుల వాడకం తగ్గిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బ్యాగు తయారు చేసిన షాపు యజమానురాలు యోగిత, వినియోగదారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం



**నస్పూర్ (జనంసాక్షి):** ఏరియా ఇంజనీర్ గా పనిచేసి గురువారం పదవి విరమణ పొందుతున్న బి.చంద్రశేఖర్ రెడ్డి ని ఇంచార్జ్ జిఎం కె.రాజేందర్ ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిఎం మాట్లాడుతూ 37సంవత్సరాల7నెలలు సుదీర్ఘ సర్వీస్ చేసిన బి.చంద్రశేఖర్ రెడ్డి అభినందనీయులని, సింగరేణి సంస్థ అభివృద్ధిలో వారు చేసిన కృషి కొనియాడదగినదని వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పనిచేయాలని అలాగే వారి యొక్క శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్ రెడ్డి, ఎజిఎం ఫైనాన్స్ బీభత్స,డీజీఎంలు అనిల్ కుమార్,రాజన్న,హరి నారాయణ, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్,సర్వే అధికారి నర్సింగరావు,ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,సీనియర్ పి.ఓ.కాంతారావు,సివిల్ ఇంజనీర్ భరత్ భూషణ్,ఏఐటియుసి కేంద్ర నాయకులు ముస్కే సమ్మయ్య, పిట్ కార్యదర్శి బి సందీప్,వివిధ విభాగాల అధికారులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జులై31 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతా యుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జులై 31 (జనంసాక్షి):** కాంగ్రెస్ సర్కారు 420 దొంగ హామీలిచ్చి గద్దెనెక్కి ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని,కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం పరకాలలో పట్టణ బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వార్డుల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు.పార్టీ కోసం పనిచేసే వారికే అవకాశాలు పార్టీ కల్పిస్తుందన్నారు.పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.బిఆర్ఎస్ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి మోసం చేసి పార్టీ మారిన ద్రోహులను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి తీసుకునేది లేదని స్పష్టం చేశారు.ఈ నెల 5తేదీ నుండి పరకాల పట్టణంలో వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి 5 రోజుల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సీనియర్ నాయకులకు ఆదేశించారు .అనంతరం పట్టణ కమిటీ ఎన్నిక ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.కమిటీల ఏర్పాటుకు ఇంచార్జీలుగా పరకాల మాజీ ఎంపీపీ నేతాని శ్రీనివాస్ రెడ్డి,సంగెం మండల మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,నడికుడ దామెర మండల పార్టీ అధ్యక్షులు గండు రాము మరియు పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులను మాజీ ఎమ్మె ల్యే నియమించారు. పరకాల మున్సిపాలిటీపై గులా బీజెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసే విధంగా కమిటీల ఏర్పాటు ఉండాలన్నారు.పార్టీలో అవకాశాలు రానినాయకులు,కార్యకర్తలు నిరాశ చెంద వద్దని కోరారు. పార్టీ అందరికి సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ అక్రమ కేసులకు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా ఎల్లపుడు నేను ఉంటానని తెలి పారు.రాబోయే రోజులు బిఆర్ఎస్వే అన్నారు. బేష జమ్యాలకు వెళ్లకుండా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు,సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో ఓటర్ తమ వివరాలను సరిచూసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 31 (జనంసాక్షి) :** ఇంటింటి సర్వేలో భాగంగా ఓటర్లు తమ వివారాలను సరిచూసుకొని ఇంటికి వచ్చిన అధికారులకు సరైనా సమాచారంఇవ్వాలని ఆర్డిఓ డిఎస్ వెంకన్న అన్నారు. డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందు పరిధిలోని గుర్తింపుపొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతొ ఆర్డిఓ సమావేశం అయ్యారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికలసంఘం ప్రధానాధికారి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటరు జాబితా తాజ పరుచట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది ఇంటింటికి వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ వారి వివరములను సరి చూసుకొని ఏమైన సవరణలు, మార్పులు, క్రొత్తగా చేర్పులు ఉంటే పూర్తి ఆధారములతో సర్వేసిబ్బందికి సహకరించాలని వారు కోరారు. అలాగే అట్టి సర్వేకు సంబంధించిన తేదీలను అధికారిక ప్రకటణల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలియ చేస్తామని వివరించారు. ఒకే బూత్‌లో 1200 మందిపైగా ఓటర్లుఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి మరొ క్రొత్త పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి బూత్ స్థాయిలొ రాజకీయ పార్టీల తరపున ఒక బూత్ లెవెల్ ఏజెంట్ (బిల్ఏ) ఉండే లా చూసుకొని ఎన్నికల సంబంధిత కార్యక్రమాలకు సిబ్బం దితో సహకరించాలని వారిని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, సీనియర్ సహాయకులు శ్రీప్రియ, కంప్యూటర్ ఆపరేటర్ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి సుదర్షన్ రెడ్డి గురువారం విడియో కాన్ఫరెన్స్ తీసు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఆర్డీవో వెంకన్న, తహసిల్దార్ వెంకటే శ్వర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు, సూపర్ వైసర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా



**బోథ్, జూలై 31(జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించి వడ్డించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా సూచించారు. మండల కేంద్రంలోని బాలుర వసతి గృహా విద్యా ర్థులు అధికారిని సంప్రదించగా గురువారం వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, సామాగ్రి నిలువలను, తరగతి గదులను పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకా రం భోజనం పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. మెనూ ప్రకారం వడ్డించకుంటే ఆయా పాఠశాలల బాధ్యులే శిక్ష అర్హులవుతారన్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఫిర్యా దు మేరకు పాఠశాలలో మరుగుదొడ్లు, ఫ్యాన్లు, త్రాగు నీటి సౌకర్యం, మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదే శించారు. సిఆర్టి లాల్ సింగ్ కొట్టడం జరుగుతుందని విద్యార్థులు తెలపక అక్కడి నుండి వేరే చోటికి పంపి స్తామని అధికారి తెలిపారు.విద్యార్థులకు రుచికరమైన మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. వెంటనే కుక్ మరియు కామాటీలకు షోకాసు నోటీసులు అందిం చారు.వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారినపడే అవకాశం ఉన్నందున పరిసరా లను పరిశుభ్రంగా ఉంచి వర్షపు నీరు నిలవకుండా చూడాలన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు రుచిక రమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు,సిబ్బంది ఉన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

- ఎస్సై పవన్ కుమార్

**మహదేవపూర్: జూలై 31 (జనంసాక్షి):** పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకో వడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిజెపి జెండా ఎగరాలి



**పరకాల, జులై 31 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గం లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి విజయం సాధించేలా కార్యకర్తలు సిద్ధం కావాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రోజున పరకాల రూరల్, మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల పరకాల టౌన్ ఆఫీస్‌లో మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ప్రభారీ గౌతమ్ రావు, జిల్లా ఎన్నికల కన్వీనర్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములుగు జిల్లా ప్రభారీ డా. పెసరు విజయ చందర్ రెడ్డి ,గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారంటీలు 66 హామీలు 420 మోసాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి అని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు చెప్పుకుంటున్నారు కానీ ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ప్రబారి బెజ్జంకి పూర్ణ చారి,మండల ఎన్నికల కన్వీనర్ లింగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, సీని యర్ నాయకులు దేవునురి మేఘనాథ్, కొమ్మిడి మహేందర్ రెడ్డి, మండ ల ప్రధాన కార్యదర్శిలు జె.రాజేందర్ రావు, జి.నరసయ్య, మండల కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు, శెక్తి కేంద్ర ఇంచార్జ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలి

- **డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్**




**నర్సంపేట జూలై 31 (జనంసాక్షి):** యువత మాదకద్రవ్యాల వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలని రానున్న తరం ఆరోగ్యంగా ఉండాలంటే... టొబాకో ఫ్రీ జనరేషన్ తప్పనిసరి అని డాఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం నర్సంపేటలోని డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో నికోటిన్, సిగరెట్, గుట్కా వంటి మాదకద్రవ్యాలు,మానసిక నాశనం చేసే పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, టొబాకో ఫ్రీ జనరేషన్ అనే కార్యక్రమం పై భారీ ర్యాలీ నిర్వహించి నర్సంపేటలోని ప్రధాన కూడలిలో ఈ కార్యక్రమం పై ప్రత్యేకంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలపై ప్రదర్శన కార్యక్రమాలు ఎడ్యుకేషనల్ ఛార్ట్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ. విద్యార్థులు, యువత తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, నెగటివ్ దారుల్లోకి మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న తరం ఆరోగ్యంగా ఎదగాలంటే, వారిలో చిన్నప్పటి నుంచే చైతన్యం పెంచాలి. టొబాకో లాంటి మానసిక నాశనకర అలవాట్లపై విద్యార్థులకి యువతకి అవగాహన కల్పించడం చాలా అవసరం అని అన్నారు .అనంతరం తమతమ జీవితాలతో పాటు సమాజ భవిష్యత్తు గురించి ఆలోచించే విద్యాసంస్థలు అరుదు... అలాంటి అరుదైన విద్యా ఆలయం డాఫోడిల్స్ పాఠశాల అంటూ ఈ ప్రదర్శనలు చూసిన ప్రతి ఒక్కరు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన. రోహిత్,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపా ధ్యాయులుసి. హెచ్ రీటా,హెచ్. ఆర్.డి విజయలక్ష్మి, శశికల, కిరణ్మయి,ఎన్ సిసి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఫెనిక్స్ సొసైటీ కాజిపేట వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ఏటూరునాగారం,జులై 31(జనంసాక్షి):** ఫీనిక్స్ సొసైటీ, కాజిపేట అధ్వర్యంలో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లోని 180 మంది విద్యార్థులకు "బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్" కార్యక్రమం కింద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు అవ కాశం కల్పించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చదువులో ముందుకు సాగుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమవంతు సాయం అందించడంలో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు మరింత సహాయం అందించాలని తమ ఆకాంక్షను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీతో పాటు ఫీనిక్స్ సొసైటీ ప్రెసిడెంట్ జీతు జాన్, సభ్యులు రెమ్యా జీతు, పవన్ కుమార్, ఆశిష్ కమల్, దానం సతీశ్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎండీ అక్బర్, సత్యం, స్వప్న, వట్టం రాంబాబు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పిల్లల్లో చదువుతో పాటు స్ఫూర్తిని నింపే "బ్యాక్ టు స్కూల్ విత్ స్మైల్" వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో బలాన్ని, ఆశను ఇస్తున్నాయని వ్యవస్థాపక సభ్యులు చెప్పారు. సమాజంలో విద్య విలువను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరిన్నిసార్లు నిర్వహించబోతున్నామని తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఏపీఎం శ్రీధర్ రెడ్డికి సన్మానం



**శాయంపేట , జులై 31 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేస్తున్న కొప్పుల శ్రీధర్ రెడ్డి ఏటూరు నాగారం మండలానికి బదిలీపై వెళుతున్నందున గురువారం మండల కేంద్రం లోని మండల సమాఖ్య కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపిఎం శ్రీధర్ రెడ్డిని మండల సమాఖ్య పాలకవర్గం, గ్రామ సంఘాల సభ్యులు పుష్పగుచ్ఛ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు గడిపే సుమలత మాట్లాడుతూ బదిలీ కావడం సహజమని బదిలీ అయిన వారు ఏ మండలంలో పనిచేసిన తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. ఏపీఎం శ్రీధర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా శాయంపేట మండలంలో ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు.

# మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **ఆగిన పనులను పున:ప్రారంభించండి**



**పాలకుర్తి, జూలై 31(జనంసాక్షి):** గత రెండేళ్ల నుంచి నిలిచిపోయిన పాలకుర్తి రిజర్వాయర్ పనులను అధికారులు పున:ప్రారంభించి పూర్తి చేయాలని మత్స్యకార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు, తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటి గురువారం పాలకుర్తి రిజర్వా యర్‌ను సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ పాలకుర్తి రిజర్వాయర్ పనులు నిలిచి రెండేళ్లు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకో వడంలేదని అన్నారు. అదికారులు రిజర్వాయర్ పనులను పుణ: ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిజర్వాయర్ పనులు పూర్తయితే మత్స్య కార్మికులు రిజర్వాయర్‌లో చేపలు పెంచి విక్రయించేందుకు దోహదపడుతుందని అన్నారు. దీంతో మత్స్యకార్మికులకు జీవనోపాది లభిస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి స్పందించి పనులను పుణ ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం బాధ్యులు దాసరి మదు. పంగ సైదులు, నీరటి సోమయ్య, మొగిలి వేణు, నారబోయిన రాజు, అశోక్, ప్రశాంత్, ఉన్నారు.

## సోమేశ్వర స్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, జులై 31 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,లు సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అర్చనలు, హారతులు నిర్వహించగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు, అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా, ఆనందంగా, పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని, వారి ఇళ్లలో శాంతి, ఐశ్వర్యం నిండాలని, భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు, మనస్ఫూర్తిగా ప్రార్థించాను. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే నా ఆకాంక్ష" అని చెప్పారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.

# మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌కు ఘన సన్మానం

- **ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**కాటారం జూలై 31(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా నియమితులైన మహా ముత్తారం మండల్ పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ రాజారాం నాయక్‌ని కాటారం మండల ఫర్టిలైజర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పూల బొకే అందజేసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం మండల ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ జాటోత్ రాజారాం నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలం ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, కొత్త రాజేందర్, అల్లాడి చంద్రమౌళి, నిడిగొండ చెన్నకేశవ్, గట్టు రమేష్, సామ బాలచందర్, తోట కోటేశ్వర్ పాల్గొన్నారు,

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, జూలై 31 (జనంసాక్షి):** నేడు శుక్రవారం, రేపు శనివారం రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరా యం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్‌లు గురువారం తెలిపా రు. పాపయ్యపేట గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో లింగ గిరి ఫీడర్ 33 కెవి విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా శుక్ర, శనివారాలు రెండు రోజుల పాటు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. పాపయ్య పేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## చెన్నారావుపేటలో చోరీ..!

- రూ.25వేల నగదు అపహరణ



**చెన్నారావుపేట, జూలై 31 (జనంసాక్షి):** చె న్నారావుపేటలో చోరీ జరిగిన సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరసయ్య మూడు రోజుల క్రితం తన ఇంటికి తాళం వేసి ఆసుపత్రిలో చూపించుకోవడానికి హై దరాబాద్ వెళ్లాడు. బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగల గొట్టి లోనికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరు వాలను తెరిచి బీరువాలో ఉన్న రూ.25 వేల నగదును అపహరించుకొని పోయారు. వస్తువులను చిందరవందరగా పడవేశారు. గురువారం ఉదయం స్థానికులు గమనించి చోరీ జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి సంఘటన స్థలాన్ని సంద ర్శించి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం పోలీసులు వచ్చి వేలి ముద్రలను సేకరించారు.

## పౌరహక్కుల పై అవగాహన పెంచుకోవాలి



**లక్షెట్టిపేట జూలై 31 (జనంసాక్షి):** పౌరహక్కులు ఎస్సీ ఎస్టీల అభివృద్ధికై వారి యొక్క హక్కులు గురించి తెలిపిన అధికారులు. ఎస్సీ ఎస్టీ కాలనిల్లో నెలకొన్న సమస్యలు డ్రైనేజి, దళితుల భూ సమస్యలు, అంటరానితనం,సబ్ ప్లాన్ నిధులు వినియోగం, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, విద్య వ్యవస్థ పై, కులానిర్మూలా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహనా కేసుల వివరాలు బాధితులకు వొచ్చే నష్టపరిహారం గురించి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల మంజూరుకు, పింఛన్ సమస్యలు ప్రతి సమస్యలకు పరిష్కారం చేయడానికి ఉపయోగించుకునే వేదిక అని అధికారులు తెలిపినారు. లక్షెట్టిపేట మండలం మున్సిపాలిటీ పరిధిలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి గిర్ధవర్ సునీత మిషన్ భగీరథ ఏఈ అబ్రహం,సూపర్ వైజర్ మమతా సోషల్ వెల్ఫేర్ అధికారి సునీత ఏఎస్ఐ సుధాకర్ పోలీస్ కానిస్టేబుల్ రాజమౌళి, వార్డు అధికారులు జితేందర్ ఎంపీవో వార్డు ప్రజలు అల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘము జిల్లా కో కన్వినర్ కొల్లూరి. రవికుమార్, మండల ఇంచార్జ్ దర్శనలా. నవీన్, పట్టణ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి. విక్రమ్, అడ్లూరి. సతీష్ ప్రజలు పాల్గొన్నారు. ఎస్సీ కాలనీ తొమ్మిదవ వార్డులో సందర్శించినా అధికారులు డ్రైనేజి, కరెంటు, రోడ్డు సమస్యలు, ఇందిరమ్మ ఇల్లుల గురించి స్థానికులు పలు సమస్యలు విన్నవించినరు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- జిల్లా పౌర సంబంధాల అధికారి
- పి.రాజేంద్రప్రసాద్

**మహబూబాబాద్ ప్రతినిధి,జులై 31 (జనంసాక్షి):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలలో తీసుకువెళ్లాలని డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్ అన్నారు,గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా రుణమాఫీ రైతు బీమా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం గృహ జ్యోతి500 రూపాయలకే గ్యాస్ పంపిణీ సన్న బియ్యం రేషన్ కార్డుల పంపిణీ ఇందిరా జల గిరి వికాసం స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ మహిళలకు



పెట్రోల్ పంపులు నిర్వహణ ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని వినూత్న రీతుల్లో పాటలు పల్లె సుద్దులు వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు.జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న ఐలేష్ కుమార్ భరత్ దర్శనం యుగంధర్ సురేష్ డప్పు శ్రీను నరేష్ ప్రవీణ్ గౌరారపు యుగేందర్ బక్కీ యాది కందుకూరిరోజా రాజ్యలక్ష్మి అశ్విని సింధుజ కీర్తి పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

- డాక్టర్ అల్లాడి సురేష్



**నిర్మల్ రూరల్,జూలై 31(జనంసాక్షి):** ప్రతి విద్యార్థి మానసిక ఒత్తిడిని జయించాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు అల్లాడి సురేష్ తెలిపారు.గురువారం నిర్మల్ గ్రామీణ మండలం ముజిగి ఉన్నత పాఠశాలలో మానసిక ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి శారీరకంగా,మానసికంగా,సామాజికంగా ఉన్నప్పుడే పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన తెలిపారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని అలాగే ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.పలు విషయాలపై విద్యార్థులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముజిగి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ షగుప్త, ప్రధానోపాధ్యాయులు పి. సుధీర్,ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి,మంజుల సంగీత, గులాబ్ సింగ్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి,ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

- సిపిఎం నాగరాజు



**నిర్మల్ రూరల్,జూలై 31 (జనంసాక్షి):** విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాల హెచ్ఐవి,ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు తెలిపారు. గురువారం నిర్మ ల్ గ్రామీణ మండలం ముజిగి గ్రామం లోని ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. కౌమారదశలో శారీరకంగా వచ్చే మార్పులపై వివరించారు.హెచ్ఐవి వ్యాధి రావడానికి గల కారణాలు,ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న ఐసీటిసీ సేవలను ఆయన వివరించారు. త్వరలోనే పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ పై పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన సిక వైద్యులు డాక్టర్ అల్లాడి సురేష్,ముజిగి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ షగుప్త,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, మంజుల,సంగీత,గులాబ్ సింగ్,ఐసిటిసి కౌన్సిలర్లు సుదర్శన్, ఎల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారు



**భూపాలపల్లి, జూలై 31 (జనంసాక్షి):** పోలీసు శాఖలో 35 ఏళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న రేగొండ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ మల్యాల ప్రభాకర్, ఘనపురం అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ బైరీ అబ్బయ్యలను, జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని, అంకిత భావంతో ఇరువురు పోలీసు అధికారులు ప్రజలకు విశిష్ట సేవలందించారని ఎస్పీ కొనియాడారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్ జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత, యాదిరెడ్డి, పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అరే కులస్తులను ఓబీసీ లో చేర్చాలి



**చింతలమానపల్లి జూలై 31 (జనంసాక్షి):** ఓబిసి కొరకు ఢిల్లీకి బయలుదేరిన నియోజకవర్గ ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు ఆరె కులస్తులను కేంద్ర జాబితాలో చేర్చాలని కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ని కోరిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఢిల్లీ లోని కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి అధికారిక నివాసంలో ఈ రోజు ఉదయం కలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్తులను కేంద్ర జాబితాలో చేర్చాలని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.సానుకూలంగాస్పందించిన కేంద్ర మంత్రివర్యులు సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో ఈ విషయమై చర్చిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చంకాపురే గణపతి, డోకె దామోదర్, ఎలకరి దామోదర్, ఎల్మలే మల్లయ్య, సత్పుతే తుకారాం, లోనరే రవీందర్, దుబ్బుల వెంకన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

• ఏఎస్పీ శివం ఉపాధ్యాయ






**ఏటూరునాగారం,జులై 31(జనంసాక్షి):** ములుగు జిల్లా పోలీస్ పరిధి సబ్ డివిజన్ ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రజలకు అందుతున్న సేవలను, నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏ ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ మరియు వర్టికల్స్ విధానాన్ని అమలు చేయాలని, పిటిషన్ మేనేజ్మెంట్ పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును రిసెప్షన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ వెహికల్స్, అబండెడ్ వెహికల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలగా లన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్ల పై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవం తమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమ శిక్షణతో నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ అనుముల శ్రీని వాస్, ఎస్సై రాజకుమార్, పిఎస్ఐలు నరేష్, రచిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఆర్ఎస్ఐ సంపత్ రావుకి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం





**ములుగు బ్యూరో,జూలై31(జనంసాక్షి):** పోలీస్ డిపార్ట్మెంట్లో తమ సర్వీస్ పూర్తి చేసుకుని గురువారం తో పదవీ విరమణ చేసిన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావుకి జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి మాట్లాడుతూ ఏ ఆర్హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సేవల ందించి సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేశారు పోలీస్ విభాగంలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు .పోలీసు రిటైర్మెంట్ కేవలం వారి వృత్తికే, కాని వారి వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు .పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ఐలు స్వామి ,తిరుపతి ,వెంకట నారాయణ, పదవి విరమణ పొందిన సంపత్ రావు కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

# బహుజన పురస్కార అవార్డు అందుకున్న బూరుగు రవి గౌడ్

• అవార్డు అందజేసి శాలువాతో సన్మానించిన మంద కృష్ణ మాదిగ



**స్టేషన్ ఘన్పూర్, జూలై 31 (జనంసాక్షి):** కవి గాయకుడిగా రాష్ట్రస్థాయిలో,జిల్లా స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన మండలంలో ని తాటికొండ గ్రామానికి చెందిన గీతాకార్మికుడు, రాష్ట్ర కళాకారుడు బూరుగు రవి గౌడ్ కు జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ గార్డెన్ లో రెండు రోజుల క్రితం జరిగి న సమావేశంలో దళిత బహుజన పురస్కార అవార్డు ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.సామాజిక ఉద్యమాలకు మార్గ దర్శి, సమస్త అణగారి న వర్గాలఆశాజ్యోతి,మహాజననేత,ఆరోగ్యశ్రీ సృష్టికర్త, పోరాటాల ద్వారా పాలకుల మెడలువంచి అనేక సంక్షే మ ఫలాలు ప్రజలకు అందించిన సామాజిక ఉద్యమకా రుడు,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా తెలంగాణ ప్రజా కవి, గాయకుడు బూరుగు రవి గౌడ్ కు దళిత బహుజన పురస్కార అవార్డును ప్రధానం చేయడం జరిగింది.సామాజిక స్పృహతో అనేక ప్రజా చైతన్య గీతాలను రచించి ప్రజల్ని మేల్కొల్పడమే కాకుండా సమాజ బాగు కోసం తనదైన శైలిలో శ్రమిస్తు న్న తీరును, లక్ష డప్పులు - వేల గొంతుల కార్యక్రమం లో భాగంగా మాదిగ కాకపోయినా వర్గీకరణ పోరాటం న్యాయబద్ధమైనదని గ్రహించి పోరాటానికి మద్దతుగా ప్రత్యేక గీతాన్ని రచించి అనేక గ్రామాల్లో సభలు పెడుతూ ఆ సభల్లో పాల్గొని చైతన్యం చేస్తూ అందించిన కృషిని కొనియాడుతూ మందకృష్ణ మాదిగ రవి గౌడు ను అభినందించడం జరిగింది. ప్రజా కవిగా మరిన్ని గీతాలు రచించి, సమాజ బాగు కోసం,అణగారిన వర్గా ల హక్కులు, అధికారం కోసం అడుగులు వేయాలని, ప్రజల్ని కదిలించే,పాలకులను సైతం శాసించే శక్తివంత మైన పాటను ప్రజల పక్షంగా నిలబెడుతూ ఈసమాజ అభ్యున్నతి కోసం తమ వంతు కృషిని అందించాలని మందకృష్ణ మాదిగ కోరడం జరిగింది. ఈ సందర్భంగా కళాకారుడు బూరుగు రవి గౌడ్ మాట్లాడుతూ తాటికొండ గ్రామంలో గీతా కార్మికుడిగా పని చేస్తున్న తనను నాయకులు అన్ని విధాల ప్రోత్సహిస్తూ రాష్ట్ర స్థాయి కళాకారుడిగా గుర్తింపు తీసుకు వచ్చారని అన్నారు.రాష్ట్ర స్థాయి కళాకారుడిగా ఎదగడానికి, నాలుగు అవార్డులుతీసుకొని ఇంతపెద్ద స్థాయికి ఎదిగడానికి కృషి చేసిన తాటికొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి అక్కెనపల్లి బాలరాజుకు,జిల్లా నాయ కులు గట్ట గళ్ళ సంజీవకు, అంబాల నారాయణ గౌడ్ కు, నాయకులందరికీ, ఈ రోజు బహుజనపురస్కార అవార్డు అందజేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఏవివి పాఠశాల విద్యార్థుల విజయ కేతనం



**వరంగల్ ఎంజీఎం, జూలై 31(జనంసాక్షి):** వరంగల్ నగరంలోని ఏవివి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 29 న హన్మకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలోని షాట్ పుట్ విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న శనిగరపు లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం మరియు ఎనిమిదవ తరగతి చదువుతున్న అడ్డూరి ఝాన్సీ తృతీయ స్థానం సాధించినారు. వీరిని ఈ రోజు పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు శారీరకమానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని కావున విద్యార్థులు క్రీడలను ఎంచుకొని జీవితంలో పైకి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, విజయలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, వసంత రాణి, అనూష మరియు వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

• జిల్లా యాదవ సంఘం నాయకులు



**మహదేవపూర్:జూలై 31 (జనంసాక్షి):** ఇటీవల అంబటిపల్లి గ్రామానికి చెందిన సింగినేని మల్లేష్ యాదవ్ కూతురు తేజస్విని ని ప్రైవేట్ స్కూల్ బస్ చేసిన తప్పిదం వల్ల మరణించడం జరిగింది.గురువారం రోజున సింగినేని మల్లేష్ యాదవ్ కుటుంబాన్ని జిల్లా డివిజన్ యాదవ సంఘం నాయకులు పరామర్శించినారు.ఈ సందర్భంగాజిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్ మాట్లాడుతూ.సింగినేని మల్లేష్ కుటుంబానికి యాదవ సంఘం నాయకులం అండగా ఉంటామని అధైర్య పడవద్దని చిన్నారి కుటుంబాన్ని ధైర్యం చెప్పినట్లు యాదవసంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో.కాటారండివిజన్ నాయకులు బోయిని రాజయ్య యాదవ్, కోడారి చిన్న మల్లయ్య యాదవ్, మలహర్ మాజీ ఎంపిపి ఏదండ్ల రామన్న యాదవ్, పోలినేని అశోక్ యాదవ్, మహాదేవపూర్ మండల గౌరవ అధ్యక్షులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు కన్నెవేనా ఐలయ్య యాదవ్, చల్ల ఓదెలు యాదవ్, యూత్ మాజీ అధ్యక్షుడు పిడుగు బాపు యాదవ్, పర్శవెన నగేష్ యాదవ్, కాట్రేవుల నవీన్ యాదవ్, అప్పాల ఐలయ్య యాదవ్, పర్శేవెన ఐలయ్య. యాదవ్, మారవేనా రాజశేఖర్, అంబటిపల్లి యాదవ సంఘం అధ్యక్షులు, కాట్రేవుల మల్లేష్ యాదవు పాల్గొన్నారు.

# పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

• ఎస్సై పవన్ కుమార్



**మహదేవపూర్,జూలై 31 (జనంసాక్షి):** పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్త లు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్‌కు ఘనంగా సన్మానం



**లక్షెట్టిపేట జులై 31 (జనంసాక్షి):** లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ కాసమల రాష్ట్ర న్యాయమూర్తుల సంఘ కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని లక్షెట్టిపేట న్యాయవాదుల సంఘం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందిన్యాయమూర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుష్పగుచ్ఛంతో సన్మానించారు జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ శాలువాతో సత్కరించారు మాజీ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ పూలమాలతో సత్కరించి న్యాయమూర్తికి మెమెంటో అందజేశారుఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, ఏజిపి సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు , గోవింద్ రావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గాండ్ల సత్యనారాయణ, గడికొప్పుల కిరణ్ కుమార్,నగురు రవీందర్, నలినికాంత్, పద్మ, సంతోష్ బనావత్, మేదరి పల్సన్, సుమన్ చక్రవర్తి తాజోద్దీన్, రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, రుమాన్ షెఫీక్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ సభ్యులు రఘునాథరెడ్డి



**రామకృష్ణాపూర్, జులై 31 (జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డ్ విద్యానగర్ ఏరియాలో 4.75 లక్షల డిఎంఎఫ్టీ నిధులతో 92 మీటర్ల సిసి రోడ్డు పనులకు గురువారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి సభ్యులు రఘునాథరెడ్డి లు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. 17వ వార్డు అభివృద్ధి కోసం 25 లక్షల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను చేయించడం జరుగుతుందని తెలిపారు. బడ్జెట్ లేని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని, ఇకనుండి అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను విడుదల చేయించారని త్వరలోనే పనులు సైతం ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, రవీందర్, వెంకటేష్ కిష్టయ్య, రాజయ్య, కళ్యాణ్, కనకరాజు, వేణు, రమేష్, విజయ, పుష్ప, రాజేశ్వరి పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ డిజిటల్ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ జూలై31(జనంసాక్షి):** ఎత్తిపోతల పథకం(లిఫ్ట్ ఇరిగేషన్)ద్వారా సాగు రైతులకు ఎంతోమేలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.గురువారం రోజున మండలంలోని బుగ్గారాం తేజాపూర్ పొచ్చెర గ్రామ పరిధిలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే జరగగా సర్వే పనులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించి అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద బుగ్గారాం తేజాపూర్ పొచ్చెర లిఫ్ట్ ఇరిగేషన్ తో వేల ఎకరాలకు సాగునీరు అందనుందని అన్నారు.ఈ రెండు సర్వేలు పూర్తి కాగానే పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే పూర్తి చేసి పనులు మొదలు పెడతామని అన్నారు.ఈ సర్వే ప్రైవేటు సంస్థ నా భూమి నా హక్కు సివిల్ సర్వేస్ కంపెనీ ద్వారా డిజిటల్ సర్వే చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ భీంరావ్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా సందర్శించిన

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

**లక్షెట్టిపేట జులై 31 (జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ వెంకట్రావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా సందర్శించడం జరిగినది. ఈ సందర్శనలో డాక్టర్ సతీష్ వైద్యాధికారి వైద్య సిబ్బంది సుప్రవేజర్లు అందుబాటులో ఉన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిలువలను ఫార్మసిని ల్యాబ్ను ఓపి రూములను వార్డులను సందర్శించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా వైద్య వర్గ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుప్రవేజర్లు సరైన రీతిలో పనిచేయడం లేదని ఆ గ్రామం వ్యక్తం చేసినారు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఉపకేంద్రములలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని అదేవిధంగా జిల్లాలోని సుప్రవైజర్ల ందరూ తమ పరిధిలోని గర్భవతులకు సంబంధించిన ఈటీడీ వివరము లను దగ్గర ఉంచుకోవాలని వైద్యాధికారి రూములో టేబుల్ పైన ఉంచాలని ఆదేశించినారు అదేవిధంగా ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది వివరములను రాపిడ్ ఫీవర్ సర్వే ప్రోగ్రాం యొక్క యాక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములు పెట్టడానికి యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించినారు సుప్రవైజర్ల ందరూ తమ పరిధిలోని ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమానం చేసుకుంటూ రోజువారీగా వివరములను సేకరించాలని లేనియెడల చర్యలు చేపట్టడం జరుగుతు ందని తెలియజేసినారు రెండు రోజుల లోపల అన్ని వివరములతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచాలని సుప్రవేజర్లకు ఆదేశించినారు సుప్రవేజర్లు తమ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రములు సందర్శించి గ్రామాలలో ఆశ ఆరోగ్య కార్యకర్తలు తిరుగుతున్న వివరములను తెలియజేయాలని అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని ఆదేశించినారు ఉపకేంద్రములలో కూడా సమయపాలన పాటిస్తూ రోగులకు వైద్య సేవలు ఆడికట్టుల ద్వారా పరీక్షలు అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు ఈ సందర్భంగా వైద్యాధికారికి ఈ క్రింది ఆదేశాలు ఇవ్వడం జరిగినది తెలంగాణ డయాగ్నొస్టిక్స్‌కు రోజువారిగా రక్త నమూనాలు పంపించాలని సూపర్వైజర్ల ఎఫ్‌టిపి కార్యక్రమాన్ని తీసుకోవాలని ఆదేశించినారు రోజు 9 గంటల



కు ఉపకేంద్ర సిబ్బందితో గూగుల్ మీట్ తీసుకోవా లని దీని ద్వారా ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో జరుగుచున్న వైద్య సేవలు తెలుసుకొనడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ వైద్యాధికారి శోభారాణి మార్త సూపర్వైజర్లపై పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినారు మార్పు చేసుకోవాలని పనిపై దృష్టి పెట్టాలని అన్ని వివరములను వైద్యాధికారికి తెలియజేయాలని వైద్యాధికారి చెప్పిన విధంగా వివరములను అందించాలని ఆదేశించినారు సుమలత స్టాఫ్ నర్స్‌కు రోజువారిగా తెలంగాణ డయాగ్నొస్టిక్ పంపించే వివరము లను అందజేయాలని ఐరిస్క్ గర్భవతుల వివరాలు దగ్గర ఉంచుకొని వివరములు సేకరించాలని ఆదేశించినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుభ్రం లేనందున గ్రామపంచాయతీ వారి సహకారంతో శుభ్రం చేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో సందర్శించి అవగాహన కార్యక్రమా లు వైద్య శిబిరంలను ఏర్పాటు చేయాలని మరియు ప్రైవేట్ ఆస్పత్రులకు సంబంధి ంచిన పోస్టర్లు గానీ పాంప్లెంట్లు గానీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉంచుకోరాదని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహకం

- ఆకాంక్ష హాత్ కార్యక్రమ ప్రారంభ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్






**నిర్మల్ బ్యూరో, జూలై 31,(జనంసాక్షి):** మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు.నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4 వ ర్యాంకు వచ్చిందని అన్నారు. పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోవు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు. పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలంగా మార్చుమని అన్నారు. మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. అధికారులు అంకిత భావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, పెంబి మండల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా స్వయం సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# కాళేశ్వర ఆలయ దుకాణాల టెండర్లు ఖరారు

**కాళేశ్వరం , జూలై 31 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో వివిధ షాపులు నడుపుకొను లైసెన్స్ హక్కుల గురించి గురువారం ఇ- టెండర్ సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలములు జరిగాయి. దేవస్థాన కార్యాలయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో పరకాల డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత పర్యవేక్షణలో ఈ వేలములు నిర్వహించడం జరిగింది.షాప్ నెంబర్ 3 లో బొమ్మలు గాజులు అమ్ముకొను హక్కునకు 6,80,000/- ,టెంకాయలు పూజా సామాగ్రి అమ్ముకొను హక్కునకు 23,00,000/- ,షాప్ నెంబర్ 5 లో బొమ్మలు గాజులు అమ్ముకొను హక్కునకు 7,90,116/- ,కొబ్బరి ముక్కలు పోగు చేసుకును హక్కునకు 20,11,666/-,అమ్మవార్ల చీరలు పోగు చేసుకొను హక్కు నకు 3,50,000/- వేల రూపాయలు హెచ్చు పాటలు వచ్చినట్లు ఆలయ కార్య



నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా ఆరు టెండర్లు సరియైన పాట దారులు రానందున తదుపరి నిర్వహించుటకు వాయిదా వేయడమైనదనీ ఆయన తెలిపారు. ఈ టెండర్ల ద్వారా దేవస్థానమునకు 61,31,782/- రూపాయల ఆదాయము వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# కొత్త రేషన్ కార్డులతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం

- **కడియం యువసేన అధ్యక్షుడు భాస్కుల సమ్మయ్య**

**స్టేషన్ ఘన్పూర్, జూలై 31 (జనంసాక్షి):** గత 11ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరిగిన పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గ్రామ ఇన్చార్జ్, కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు భాస్కుల సమ్మయ్య అన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని చాగల్ లో గురువారం ఇందిరమ్మ కమిటీ ఆధ్వ ర్యంలో పసునూరి సునీతకు చెందిన ఇందిరమ్మ ఇళ్లుకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాస్కుల సమ్మయ్య మాట్లాడుతూ ఇల్లులేని నిరుపేద లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు.ఇంకా ఇండ్లురానివారు ఉంటే విడతలవారీగా కడియం శ్రీహరి నాయకత్వంలో ఇండ్లు రావడం జరుగుతుందని అన్నారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాల ని సూచించారు. ఏ విధమైన పరిమితులు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని అన్నారు.ఇంకా ముదు న్నర ఏళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోఉంటుందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుం దని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ట్లు వివరించారు.అన్ని వర్గాల పేదలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చేపూరి సురేష్, అశోక్ ,ఇందు, కుమార్, ఆసారపు జిన్న, బి నాగరాజ్ పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ నూతన కళాశాల కమిటీ 15 మందితో ఎన్నిక

**కాళేశ్వరం,జూలై 31,( జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కళాశాల కమిటీ 15 మందితో ఎన్నుకొ న్నారు. ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులుగా ఇబ్రహీం, నవదీప్ మరియు గర్ల్స్ కమిటీ కన్వీనర్ ,కో కన్వీనర్ గా సుస్మిత, శ్రీ విద్య లను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరి ంచడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు.2023 ఎన్నికల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చినటువంటి హామీని తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఈ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.మహాదేవపూర్ మండలంలో ఇంటర్ మరియు డిగ్రీ చదువుకునే విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే మహాదేవపూర్ మండలంలో నీ ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విద్యార్థులకు హాస్టల్స్ సౌకర్యం కల్పించాలి అని దాంతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సకాలంలో బస్సు సౌకర్యం కల్పి ంచాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులంతా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## బదిలీపై వెళ్తున్న ఏపీఎం రవీందర్ సన్మానం



**మహాదేవపూర్:జూలై 31 (జనంసాక్షి):** బదిలీపై వెళ్తున్న ఏపీఎం రవీందర్ కు ఎస్ ఈ ఆర్ పి.సిబ్బంది సీసీలు వివో ఏలు. అకౌంటెంట్ ఆపరేటర్ మండల సమైక్య ఓబీలు సన్మానించడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ . ఏబీఎంలో పనిచేసిన కాలంలో ఎస్విఆర్పి ఆక్టివిటీస్‌లో మహదేవపూర్ మండలం ముందంజలో ఉందని అదేవిధంగా మహిళా సంఘాల యొక్క రుణాల రికవరీ శాతం 99.6% ఉంచడం జరిగిందని అలాగే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు లబ్ధి పొందినారని. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను మండలంలోని గ్రౌండ్ చేయడం జరిగిందని వారన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జ్
## సివిక్రమ్ బాలా సదన్ ఫర్ గర్ల్స్ హెూం సందర్శన

**జనగామ ప్రతినిధి, జూలై31(జనంసాక్షి):** జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్ బి ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్ బాలా సదన్ ఫర్ గర్ల్స్ హెూంను సందర్శించారు. అక్కడ ఉన్న బాలిక లతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. బాలికలు చదువుపై శ్రద్ధ చూపాలి అన్నారు. 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలను వివాహము చేసుకున్నచో చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ గారితో పాటు బాలా సదన్ హెూమ్ ఫర్ గర్ల్స్ సిబ్బంది నివేదిక స్రవంతి పాల్గొన్నారు.




## హక్కుల కోసం పోరాటం చేస్తే అరెస్టు చేస్తారా

- **ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్**




**మల్హార్, జూలై 31(జనంసాక్షి):** లంబాడీ జాతి ఆత్మ గౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారం కోసం మా తాండ లో మా రాజ్యం అనే నినాదంతో లంబాడీ తాండలను ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలని తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న లంబాడీల హక్కుల పోరాట సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్ అన్నారు. గురువారం కొయ్యూరు పోలీసులు సమ్మయ్య నాయక్ ను అరెస్టు చేసి కొయ్యూరు ఠాణా కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని అనచివేయాలనే అహంకారంతో ఉన్నదని హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులకు వెరవబోమన్నారు.

## అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ఏర్పాటు

- **గౌరవ అధ్యక్షులు గా మాజీ ఎంపిపి మాలహాల్ రావు**

**మల్హార్, జూలై 31(జనంసాక్షి):** మండల కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచెర్లలో తెలంగాణ ప్రభుత్వం సూచన మేరకు ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆదర్శ కళాశాల అభివృద్ధి కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు.ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాల్ రావు, కన్వీనర్‌గా కళాశాల ప్రిన్సిపాల్ విజయాదేవి కమిటీ మెంబర్ చైర్ పర్సన్ గా స్వయం సహాయక సంఘ సభ్యురాలు చీగిరి మీనా ఇతర సభ్యులుగా కళాశాల అధ్యాపకులు నరేందర్, రవీందర్, వెంకట్ రెడ్డి, విద్యార్థుల పేరెంట్స్ రాగం రమేష్, రామిడి శ్రీనివాస్, దేవరకొండ వెంకటేష్, చీగిరి సది, తోకల సుధాకర్, జగన్నాథుల సురేష్ లను నియమించడం జరిగింది.ఈ కమిటీ కళాశాలను అభివృద్ధి చేయడానికి కావలసిన నిర్ణయాలు కమిటీలో సభ్యులు చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని కమిటీ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

- **దొమ్మటి సాంబయ్య**



**పరకాల, జులై 31 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం అకెనపల్లి గ్రామానికి చెందిన బండి సుదర్శన్ గౌడ్ కుమారుడు వెటర్నరీ డాక్టర్ బండి కిరణ్ పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం రోజున టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మడి సాంబయ్య పరామర్శించారు. పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జ రమేష్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు వంగ మహేష్, పుల్యాల గాంధీ, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,ఎస్సీ సెల్ చైర్మన్ డబ్బేడ్ రమేష్ , రాఘవులు, ఎంఎస్‌యుఐ రాష్ట్ర మాజీ ప్రధాని కార్యదర్శి డాక్టర్ మడికొండ శ్రీను, మాజీ ఎంపిటిసి కోర్నేలు,బొచ్చు రవి, గోనాద్, సిలువేరు రాఘవ, దసరాపు ప్రేమ్ కుమార్ పరకాల,మొగుళ్ళపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**



**చెన్నారావుపేట, జూలై 31(జనంసాక్షి):** గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సమస్యలతో గ్రామపంచాయతీలు ఉన్నాయని ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమ న్వయం లేకపోవడమే కారణమన్నారు.వర్షాకాలం ప్రారంభ మైనప్పటి నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు ఫాగింగ్ ,బ్లీచింగ్ పౌడర్ చల్లించలేదని ఆయన అన్నారు. గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలోని కాలనీలలో బురద మయంగా మారిన రోడ్లపై మొరం పోయించాలన్నారు. తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక హెచ్చరించారు.

### జాతీయ స్థాయి తైక్వాండోలో
## గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 31 (జనంసాక్షి):** విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో తెలంగాణా రాష్ట్ర జట్టు తరపున పాల్గొని అండర్14 విభాగంలో షేక్ సదాఖత్ అలీ, తనిష్క్ తేజ్, కనిష్క్ తేజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు సాధించిన మెడల్స్ పట్ల మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఇటి నసీరుద్దీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకు, తెలంగాణా రాష్ట్రానికి గొప్ప పేరు తెచ్చే క్రీడాకారులు అవుతారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడాకారులకు పిఇటి నసీరుద్దీన్ కు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**చిట్యాల/మొగుళ్ళపల్లి జులై 31 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఆకిన పెల్లి గ్రామానికి చెందిన చిట్యాల మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్ కుమారుడు కిరణ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.కాగా గురువారం బాధిత కుటుం బాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ పరామర్శించి, కిరణ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ అవసరం

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి..**

**కిషోర్ రక్ష ఆరోగ్యకార్డుల పంపిణీ..**



వరంగల్ ప్రతినిధి, జూలై **31(జనంసాక్షి):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ అవసరమని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దుగ్గొండి మండలం కేజీబీవీ హైస్కూల్లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిషోర్ రక్ష హెల్త్ క్యాంపును ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి ప్రతి విద్యార్థికి కిషోర్ ఆరోగ్య రక్ష కార్డులు అందజేసినారు. వాటిలో విద్యార్థి ఆరోగ్యం వివరాల నమోదును దగ్గరుండి నమోదు చేయించారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. కిషోర్ రక్ష ఆరోగ్య కార్డులను మొట్టమొదటగా దుగ్గొండి కేజీవీబీలో ప్రారంభించి విడతలవారీగా ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విడతల వారీగా ప్రారంభించుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, ఈ కిశోర రక్ష కార్డు వలన విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కూడా విద్యాలయాల్లో లభిస్తుంది అనే నమ్మకాన్ని పిల్లల తల్లిదండ్రులకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు రేపటి భవిష్యత్తు పునాదులు. వారి ఆరోగ్య భవిష్యత్తు మీద రాష్ట్ర అభివృద్ధి ఆధారపడుతుందని కిషోర రక్ష ఆరోగ్య కార్డులు వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. కిషోర్ రక్ష ఆరోగ్య కార్డును ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు. కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు. కస్తూరిబా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు , కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి , డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.



## గుంతల దారికి భాగ్యం లేదా?

**కాసిపేట జూలై 31 (జనం సాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని పరిశ్రమల కేంద్రంగా పేరుగాంచిన కాసిపేట మండలంలో రహదారుల మరమ్మతులకు నోచుకోవడం లేదు.. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దేవాపూర్ లోని ఓరియంట్ అదానీ సిమెంట్ కంపెనీకి వెళ్లే ప్రధాన రహదారి సైతం ఇదే అయినప్పటికీ ఏళ్లుగా గుంతల దారిగానే మిగిలిపోతుంది. కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప రహదారి దుస్థితి ఇది.. భారీ గుంతల నడుమ వాహనాలు రాకపోకలు సాగిస్తూ, ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏమ్మెల్యే గడ్డం వినోద్ నూతన దారికి నిధులను మంజూరు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రవీణ్ కుటుంబానికి అండగా ఉంటా : కుంజా సూర్య

**మంగపేట జూలై 31(జనంసాక్షి) :** మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి గత పది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మృతి చెందడం జరిగింది. గురువారం దశదిన కర్మలు నిర్వహించగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య హాజరై మద్దెల లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రవీణ్ కుటుంబానికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటానికి సిద్ధం

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమ**

**స్టేషన్ ఘన్పూర్, జూలై 31 ( జనం సాక్షి ) :** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది అని,విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమ అన్నారు.

డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐసమావేశా నికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి సుమ హాజరై మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ప్రభుత్వం ముందడుగు వేయలేకుండా పోతుందని వారు అన్నారు. గురుకులలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో చదువులని విద్యార్థులు కొనసాగిస్తున్నారని,ఈసంవత్సరం సగానికిసగం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలో మూసి వేయడం జరిగింద ని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని నీతి మాటలు చెప్తుంది కానీ వాగ్దానం అమలు చేయడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదలచేయాలని డిమాం డ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా ర్థులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్నా రాథోడ్ నాయకులు రవళి, సుస్మిత, వినీత, నందిని, రమ్య, రవళిక, అభి, కీర్తి, ప్రకాష్, శ్రావణి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు అందేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

స్వతంత్రతను పెంపొందించే గొప్ప మార్గమని, ఇవి మహిళలు ఏదైనా సమస్యకు గురైనప్పుడు “ఒకే చోట అన్నీ” గా వ్యవహరిస్తాయని, ఈ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోనెలా మహిళల్లో అవగాహన, చైతన్యం కల్పించాలని కలెక్టర్ కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా తీసుకున్న సంగెం మండలం గుంటూరుపల్లి, రాయపర్తి లలో భవన నిర్మాణాలు త్వరితంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి,డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కలెక్టర్ కుమార్ దీపక్

అందించడానికి అందుబాటులో ఉండాలని అన్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనకు లోబడి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును కోరారు. మున్సిపాలిటీలో త్రాగునీటి కొరకు అమృత్ 2.0 పథకంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించి వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే మరియు ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామం లో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ములుగు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, ఏటూరునాగారం డి సి హెచ్ డాక్టర్ జగదీష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డాక్టర్ పవన్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జనరల్ హాస్పిటల్ వివిధ విభాగాల అధికారులు, మెడికల్ కాలేజ్ వివిధ విభాగాల ప్రొఫెసర్, డెమో సంపత్, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు ఎం సి హెచ్ టీం వైద్యాధికారులు, మిడ్ లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



చెన్నారావుపేట, జూలై 31 (జనం సాక్షి): బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం పరామర్శించారు. మండలంలోని 16 చింతల్ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బానోత్ గణేష్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. ధర్మ తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త భూక్య బాలు తల్లి భూక్య వాలి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాపయ్యపేట గ్రామానికి చెందిన మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ నాయక్ పెద్ద అన్న భూక్య ఈర్య నాయక్ ఇటీవల చనిపోగా అతని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, బోడ సొమ్ము నాయక్, మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, పాపయ్యపేట గ్రామ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, గుర్రం రవి, ధర్మ తండ గ్రామ అధ్యక్షులు బోడ బద్రు, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, తదితరులు పాల్గొన్నారు.